షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు	తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఓడితే ట్యాంపరింగా?



- కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం
- ఎన్నికల అవకతవకలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన విధానం రూపొందించాలని పిటిషన్
- ప్రస్తుతం లేవనెత్తుతున్న సమస్యలకు బ్యాలెట్ పేపర్ల ఓటింగ్ సమర్థవంతమైన, ఆచరణకు యోగ్యమైన పరిష్కారం కాదు
- బ్యాలెట్ విధానాన్ని అనుసరించినంత మాత్రాన అవినీతి ఆగిపోతుందని అనుకుంటున్నారా?
- దీనిపై ధర్మాసనం తిరిగి కేఏ పాల్‌ను నిలదీసిన సుప్రీం

## దేశంలోనే మొదటి సారిగా ఇలా చేస్తున్నాం..




- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు వాళ్ళకి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు
- రాహుల్ గాంధీ అదరకుండా బేధరకుండా... రాజ్యాంగాన్ని కాపాడాడానికి ముందుకొచ్చాడు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ

బీజేపీ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా కాల రాసిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ భవన్ సంవిధాన్ దివాస్ సభలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలని ప్రయత్నాలు చేసిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు వాళ్ళకి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ - మిగతా3లో



## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందిని రిక్రూట్ చేశాం

- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని
- ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయి
- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం

# ఆ మాటకు కట్టుబడి ఉన్నాం



- ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నాం
- ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారు.
- కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్
- రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉంది
- రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నాం

ఢిల్లీ

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల - మిగతా3లో

## రూ. 24 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

- 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం
- రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం





## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ ఖాయం

- అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
- అధికారులకు కేటీఆర్ హెచ్చరిక
- కాంగ్రెస్ అక్రమాలు, అవినీతిని బయటపెడతామని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందన్న కేటీఆర్
- తెలంగాణలో 'ఆర్ఎస్' బ్రదర్స్ పాలన నడుస్తోందని ఎద్దేవా
- సిరిసిల్ల కలెక్టర్‌కు కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమాలు, అవినీతిని బయటపెడతామని, బీఆర్ఎస్ పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో అన్నీ రాసుకుంటున్నామని... అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని అధికారులను హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి సన్నాహక కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. - మిగతా3లో

## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా సరే.. ఇది చేసి తీరుతా..
- తెలంగాణలో జరుగుతున్న కులగణన ప్రక్రియ అధికారులు రూపొందించిన ప్రక్రియ కాదు...ఇది ప్రజా ప్రక్రియ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా సరే కుల గణన ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి ఎత్తివేస్తాం
- కుల గణన అనేది తాను పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చేసిన హామీ



## జర్నలిస్ట్ ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం

# అయ్యప్ప మాల తీసేసి పాఠశాలకు రావాలి

**క్రిస్టియన్ ఉపాధ్యాయుడి హెచ్చరిక**

**పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన అయ్యప్ప స్వాములు**





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 26** అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని అయ్యప్ప డ్రెస్సులో పాఠశాలకు రావద్దని పెబ్బేరు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సోషల్ ఉపాధ్యాయుడు (సినోజ్ క్రిష్టియన్) హెచ్చరించడంతో తలెత్తిన వివాదం పాఠశాల కరస్పాండెంట్ క్షమాపణ చెప్పడంతో సద్దుమణిగింది. మహబూబ్ నగర్ కు చెందిన విద్యార్థి స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతను గత ముప్పై రోజుల క్రితం అయ్యప్ప మాల ధరించి రోజూ స్కూలుకు వెళ్తున్నాడు. క్రిస్టియన్ మతానికి చెందిన పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు సీనోజ్ విద్యార్థిని పిలిపించుకుని అయ్యప్ప మాల డ్రెస్ తీసేసి చెంబులో వేయాలని స్కూల్ యూనిఫాంలో రావాలని హెచ్చరించడంతో తోటి అయ్యప్ప స్వాములకు ఆ విద్యార్థి చెప్పడం జరిగింది. ఉపాధ్యాయుడి వ్యాఖ్యలను ఖండిస్తూ వారు మంగళవారం రాత్రి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని నిలదీశారు. పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ గౌడ్ అయ్యప్ప మాల దారులతో మాట్లాడుతూ వివాదం చేయాలన్న ఉద్దేశం తమకు లేదని ఆ తమకు తమ సిబ్బందికి ఎవరినీ ద్వేషించే ఉద్దేశం లేదని ఈ ఘటనతో ఎవరైనా మనస్తాపానికి గురైతే మమ్మల్ని క్షమించాలని కోరారు. క్రిస్టియన్ మతానికి చెందిన ఉపాధ్యాయుడి వ్యాఖ్యలను ఉపాధ్యాయుడిని పాఠశాల నుంచి పూర్తిగా తొలగించాలని అయ్యప్ప దీక్ష దారులు వివరిస్తూ ధర్నా విరమించి వెళ్లి కొంత సేపు వారితో మాట్లాడారు. ఇలాంటి తగాదాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

భారత రాజ్యాంగం చూపిన బాటలోనే నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం..

రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న చరిత్ర బీజేపీ ది..

రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది...

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 26 :** నవంబరు 26 న భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వం న్యాయం సౌభ్రాతృత్వాన్ని అందిస్తూ భారత రాజ్యాంగం రూపొందించబడిందని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటలో నడుస్తుందని, భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందన్నారు. 2015 అక్టోబరు 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని మోదీ పునాది రాయి వేస్తూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి వరకు నంబర్ 26ను కేవలం లాడేగా జరుపుకునే వాళ్ళమని, రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల ను కొనసాగించే విధంగా ప్రధాని నిర్ణయంతో ఏటా నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా నవంబర్ 26 న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ ప్రాధాన్యం అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాజ్యాంగ సూత్రాలు, ఆశయాల నుండి సదాస్ఫూర్తి పొందిన ప్రధాని మోదీ "సంవిధాన్ గౌరవ యాత్ర "ద్వారా రాజ్యాంగ సూత్రాలను ప్రజల వద్దకు తీసుకెళ్లారని, రాజ్యాంగ విలువల ప్రాతిపదికగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన, జమ్మూ కాశ్మీర్ కు సంబంధించిన 370 ఆర్టికల్ రద్దు ద్వారా ఒకే దేశం, ఒకే రాజ్యాంగం కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పంచ తీర్థం నిర్మాణం ద్వారా ఆయన స్మృతికి మోదీ ప్రభుత్వం ఘన నివాళులు అర్పిస్తూ, రాజ్యాంగం పట్ల నిబద్ధతను చాటుకుంటూ వికసిత్ భారత్ వైపు పయనిస్తుందన్నారు. దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిన ఘన కీర్తి , అలాగే అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు రాజ్యాంగాన్ని గౌరవించలేదని, రాజ్యాంగాన్ని అపహస్యం చేసి , దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందన్నారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్, ఇ నుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ లు దుబ్బాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి , బండ రమణారెడ్డి, పసుపులేటి శివానందం, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి వేణు ప్రసాద్, సత్యనారాయణ, సంతోష్, జాడి బాల్ రెడ్డి, శశి, సుధాకర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు...






**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 26 :**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిల్లీ డిఫెన్స్ కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథి గా జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాలి అని అన్నారు. నేరాల నిర్మూలనకు, అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణత్యాగం చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారిని ఆదర్శంగా తీసుకొని భావి తరాలకు మనం ఆదర్శప్రాయంగా ఉండాలని దేశ నిర్మాణంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ యువజన సంఘాల నాయకులు తొర్తి శ్రీనివాస్,నక్క ప్రమోద్,సాయి, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

# జీడిమెట్ల సుభాష్ నగర్ లో ఎరుపెక్కిన సిసి రోడ్లు

డ్రైనేజీ మాన్యువల్ లో గుర్తు తెలియని రసాయనాలు వదిలారని గుర్తింపు

పిసిబి అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ స్థానికులు ఆవేదన






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 26:** పిసిబి అధికారుల నిర్లక్ష్యం జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతాల ప్రజలకు శాపంగా మారింది. కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ డివిజన్ లో జన నివాసాల మధ్య ఏర్పాటు చేసిన రసాయనాల గోదాములు సామాన్య ప్రజల జీవనానికి అడుగడుగునా ప్రాణ సంకటం గా మారాయి. గోదాముల నుండి వచ్చే వ్యర్థ రసాయనాలు డ్రైనేజీ మాన్యువల్ లో గుర్తు తెలియని వ్యక్తులు వదలడంతో ఒక్కసారి గా జీడిమెట్ల సుభాష్ నగర్ వెంకటాద్రి నగర్ ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. మాన్ హెూల్స్ నుండి ఎరుపు రంగుతో కూడిన వ్యర్థ రసాయనాలు రోడ్లపై పొంగి పొర్లడటంతో స్థానికులు ఆ నీటిని చూసి బెంబేలెత్తి పోయారు. మొదట రక్తపు రంగులో ఉండటంతో ఏదైనా ప్రమాదం జరిగిందా లేక ఎవరినైనా ఏమైనా చేసి మ్యాన్ హోల్లో పడేసారా అంటూ స్థానికులు అయోమయానికి గురయ్యారు. అనంతరం నీరు అలాగే వస్తుండడంతో రసాయనాలు అనుకొని అంతా కంగుతిన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడ చుట్టూ ఉన్న అక్రమ కెమికల్ గోదాముల్లో వ్యర్థ రసాయనాల డ్రమ్ములు కడగడం తోనే ఈ దుస్థితి ఏర్పడుతుందని స్థానికులు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తమ ఇళ్లల్లో చిన్నారులు ఉన్నారని, ఈ దుర్వాసన వలన వారి ఆరోగ్యాలు పాడవుతున్నాయని స్థానికులు మండిపడ్డారు. అక్రమ కెమికల్ గోదాముల పై చర్యలు తీసుకోవాల్సిన పిసిబి అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో వ్యాపారుల ఆటలు సాగుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అక్రమ కెమికల్ గోదాముల పై చర్యలు చేపట్టాలని సుభాష్ నగర్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**శాంపుల్స్ సేకరించాము... పెయింట్ డ్రమ్ములే అని అనుమానిస్తున్నాము : పిసిబి అధికారి రాజేందర్**


జీడిమెట్ల సుభాష్ నగర్ లో మ్యాన్ హెూల్ లో రసాయనాలు ఎరుపు రంగులో భయాందోళనకు గురయ్యే విధంగా వస్తున్నాయని సామాజిక మాధ్యమాల ద్వారా పీసీబి అధికారులు సమాచారం అందుకున్నారు. వెంటనే పిసిబి అధికారి రాజేందర్ ఆధ్వర్యంలో బృందం ఘటనా స్థలానికి చేరుకొని శాంపిల్ ను సేకరించామని తెలిపారు. వాటిని చూస్తే కెమికల్ కనబడటం లేదని ఎరుపు రంగు పెయింట్ డ్రమ్ములు కడగడం తోనే ఇలా జరిగిందని తెలిపారు. అది ఏ గోదాము నుండి మాన్ హెూల్ లో వదిలింది దర్యాప్తు చేపడుతున్నామని చర్యలు తీసుకుంటామని పిసిబి అధికారి రాజేందర్ తెలిపారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 26:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో అడ్డ గూడూరు మండలం రేపాక (డి )గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనాలతో పాటు గ్రామీణ రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సురేష్ అడ్డ గూడూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణ ఎంపీడీవో శంకరయ్య తహసిల్దార్ శేషగిరిరావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి లింగాల నర్సిరెడ్డి ఇటికాల చిరంజీవి వల్లంభట్ల రవీందర్ బొమ్మ గాని లక్ష్మయ్య, బాలెంల సాగర్ చిత్తలూరు సోమయ్య, చెడే చంద్రయ్య బాలెంల సురేష్ పరశు రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం : పురపాలక చైర్ పర్సన్ శంభీర్ పూర్ క్రిష్ణ వేణి క్రిష్ణ..






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 26:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ కార్యాలయంలో పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి శంభీర్ పూర్ క్రిష్ణ వేణి క్రిష్ణ అధ్యక్షతన సాధారణ సర్వ సభ సమావేశాన్ని కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నామన్నారు. దుండిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్వో ప్రభాకర్ ను కౌన్సిల్ సభ్యులు సన్మానించారు.**

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు ఎమ్మార్వో మతీన్ కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ కౌన్సిలర్ లు శంభీర్ పూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, శివానురి నవనీత మల్లేష్ ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్ పీసరి బాలమని క్రిష్ణా రెడ్డి మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి మాదాస్ వెంకటేష్, కొర్ర శంకర్ నాయక్ జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి ఏఇ సురేందర్ నాయక్ మేనేజర్ సునంద, ఆర్వో ప్రభాకర్ మునిసిపల్ ఇరిగేషన్ రెవెన్యూ తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మన ప్రగతి పత్రిక చైర్మన్ శ్రీనివాస్ ను పరామర్శించిన మోకు దెబ్బ నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 26:** నర్సంపేట పట్టణానికి చెందిన మన ప్రగతి పత్రిక చైర్మన్ కాపర బోయిన శ్రీనివాస్ మాతృమూర్తి లక్ష్మి కాంత స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీశే లక్ష్మి కాంత పార్థీవ దేహం పై పూలమాల తో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే నర్సంపేట పట్టణం వల్లభ్ నగర్ కు చెందిన నాలం విజయ్ కుమార్ గౌడ్ తండ్రి పుల్లయ్య గౌడ్ మరణించాడు కీశే. పుల్లయ్య గౌడ్ మోకు దెబ్బ రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం కీశే.పుల్లయ్య గౌడ్ కుమారులు విజయ్ కుమార్ గౌడ్, రవికిషన్ గౌడ్ లను రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ జిల్లా సలహాదారులు రామ గోని సుధాకర్ గౌడ్ అధ్యక్షులు గోప గాని వెంకట్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ బుడిగే మల్లేశం గౌడ్ కార్యదర్శి కొండి రాము గౌడ్ సీనియర్ జర్నలిస్టు ఉగ్గిడి శివుడు గాదం రవి జెల్ల నరేష్ ఈదుల కృష్ణ అంబటి కిషన్ బయ్య నారాయణ అంకాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం పిహెచ్ సిని సందర్శించిన డిఎం హెచ్ ఓ





**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 26:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ఇతర ఆరోగ్య కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణ,గర్భిణీ స్త్రీలకు పరీక్షలు హై రిస్క్ కేసులను గుర్తించడం ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేందుకు ప్రోత్సహించడం బాలింతలకు పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు అసంక్రమిత వ్యాదులు,మలేరియా డెంగ్యూ టీబీ లేప్రసీ ఫైలేరియా లాంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలని పలు సూచనలు చేశారు. తొలి సారిగా పిహెచ్ సికి వచ్చిన డిఎం అండ్ హెచ్ ఓను పిహెచ్ సి అధికారులు సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్ డాక్టర్ జ్యోతి డాక్టర్ రుచిత డాక్టర్ కల్పన సిహెచ్ ఓ రాజయ్య డీఈఎం ఓ అనిల్ హెల్త్ సూపర్ వైజర్ దామోదర్ రెడ్డి దేవిక నర్సింగ్ ఆఫీసర్ చిన్ని సబిత ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ కనకలక్ష్మి విజయ రాణి రమాదేవి రాంప్రసాద్ రెడ్డి భార్గవి జ్యోతి ప్రతిభ ఆశా లు పాల్గొన్నారు.

## కేజీబివి పాఠశాలను తనిఖీ చేసిన మహాదేవ్ పూర్ ఎం ఇవో బి. ప్రకాష్ బాబు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబరు 26:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో నున్న కేజీబివి పాఠశాలను మహాదేవ్ పూర్ ఎం ఇవో బి.ప్రకాష్ బాబు ఆకస్మికంగా తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయం తో విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలని, అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అదే విధంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు, వంట సిబ్బందికి తగిన సూచనలు పాటించాలని,శుచి శుభ్రత లో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు సిబ్బందికి శాఖా పరమైన సూచనలు చేశారు. ఏ చిన్న విషయంలో కూడా అలసత్వం పనికిరాదని,విద్యార్థులకు వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీ బీవీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ రెడ్డి బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 26:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెబ్బేరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరి చేత ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయచంద్ర మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దశరథ్ నాయక్, తిరుపతి,క్రాంతి రాఘవరెడ్డి,సుధా విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం లో 13 వ రోజుకు చేరుకున్న మహా అన్న ప్రసాద కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 26** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాద కార్యక్రమం మంగళవారం నాటికి 13 వ రోజుకు చేరుకుంది. ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా అధ్యక్షులు సైపా సురేష్ కమిటీ సభ్యులు
ఆలయ ప్రధాన అర్చకులు దినేష్ మిశ్రా లు అన్నప్రసాద వితరణ దాతలు స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్ అబ్బ పుష్ప లీల సుదర్శన్ సిరికొండ రమాదేవి రవీందర్ మామిడాల సంపూర్ణ రమేష్ కొనతం అరుణ శ్రీనివాసరెడ్డి నల్ల పద్మ కమలాకర్ రెడ్డి లతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారిగా దొడ్డ రవీందర్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,పబ్బా రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు, శ్రీరాముల శంకరయ్య
చకిలం కృష్ణమూర్తి తక్కళ్లపల్లి యుగంధర్ రావు,బండారు పల్లి చెంచా రావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ లు బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్ ,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,చిలువేరు వెంకటారాజం, మిడి దొడ్డి బాబురావు,భూపతి లక్ష్మీనారాయణ లు,గురు స్వాములు,భరత్,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,ఆలయ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు ను వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 26:** ప్రజలకు న్యాయాన్ని అందించే న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి అన్నారు. హెచ్ బీ నిజామాబాద్ కు చెందిన న్యాయవాది ఖాసీం పై గూండాలు దాడి చేసిన ఘటనపై మంగళవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడ్డ వారు ఎంతటివారైనా, వారిని వెంటనే అరెస్ట్ చేసి, వారిపై పోలిసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ సైతం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్లమెంటు సభ్యులు చొరవ తీసుకోవాలని ఎంపీలకు విజ్ఞప్తి చేశారు అనంతరం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, ఒజ్జెల శ్రీనివాస్ వెంకట నర్సయ్య రాజ్ మహ్మద్ యుద్ధ వీర్ వెంకటేశ్వర్లు దయాకర్ లక్ష్మారెడ్డి మోహన్ రెడ్డి కోట రాజారెడ్డి ప్రతాప్ గంగాధర్ సురక్ష నయీం మహేష్ శ్రీధర్ సత్యం బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చింది మహాత్మా గాంధీ

# తెలంగాణకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్






శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్....

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 26**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల 29 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ నిర్వహణ పై గండి మైసమ్మ లోని బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీర్ పూర్ రాజు అధ్యక్షతన మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి వివేకానంద్ మల్లారెడ్డి మాధవరం కృష్ణారావు బండారి లక్ష్మారెడ్డి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దీక్షా దివస్ కార్యక్రమ జిల్లా ఇంచార్జి శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేవలం స్వరాష్ట్ర సాధనతోనే సాధ్యమని నమ్మి "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దార్శనికుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడే లా అందరిని ఏకం చేస్తూ కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు నవంబరు 29, 2009 తేదిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం దీక్షా దివస్ పేరుతో నాటి ఉద్యమ తీరును నెమరు వేసుకోవడం జరుగుతుంది.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో అభివృద్ధి పరిచిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అని, గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రభుత్వ మార్పుతో నాడు అభివృద్ధి – సంక్షేమం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను అవస్థల పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి లను ఎండగట్టేందుకు తెలంగాణ సమాజాన్ని మరో మారు ఐక్యం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వంతో కొట్లాడే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. దీక్షా దివస్ రోజును స్మరించుకుంటూ దీక్షా దివస్ రోజున ప్రతి కార్యకర్త తమ ఇంటి ముందు కెసిఆర్ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. కావున ఈనెల 29 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివస్ కార్యక్రమానికి ప్రతి నాయకుడు, కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహా నాయకులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభుత్వ మార్పుతో కేవలం 11 నెలల వ్యవధిలో అభివృద్ధిలో దేశంలోనే అట్టడుగు స్థానంలో నిలిపి సామాన్య, మధ్య తరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలపై సమర శంఖం పూరించేందుకు దీక్షా దివస్ కార్యక్రమం తోనే మరో మారు అంకురార్పణ జరగాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, మేయర్ లు, మున్సిపల్ చైర్మన్ లు, పాక్స్ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తాం..

తెలంగాణ టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన...

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 26:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని,రాష్ట్రంలోని యువత, విద్యావంతులను టీడీపీ ప్రోత్సహిస్తుందని చెప్పారు. టీడీపీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని,బీసీలకు రాజకీయంగా ఇతరత్రా అన్ని రంగాల్లో అవకాశాలను కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశమే అని అన్నారు. బీసీలను కింది స్థాయి నుంచి చట్ట సభలకు పంపిన ఘనత ఎన్టిఆర్ కే దక్కిందన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకొని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.పెబ్బేరు మండలంలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు తీసుకున్న వారు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే 5 లక్షల రూపాయలు బీమా అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా బంధు మిత్రులకు సమాచారం అందించి వారికి సహాయపడగలరని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు. నిర్మాణాత్మక ప్రతి పక్షంగా పనిచేయాలని ఆయన తెలిపారు.
కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు,సుబ్బయ్య గుప్తా అలీం రాజు శెట్టి శ్రీహరి తిరుమలేష్,అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 26:** భారత రాజ్యాంగం సామాన్యులకు రక్షణ కవచం లాంటిది అని న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీఆర్ఏ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కావలి గోవిందు నాయుడు అన్నారు అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా కావలి గోవిందు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి నేటికీ 75 సంవత్సరాలుగా మానవ మనుగడకు పూర్తి స్వేచ్ఛా సమానత్వం సోదర భావాలకు మూల స్తంభాలుగా దేశ ప్రజల అభివృద్ధికి సర్వతో అభివృద్ధికి సమానత్వ ఆశయం 75 ఏళ్లుగా సామాజికంగా ఆర్థిక లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరి జీవితాల్ని ప్రభావితం చేస్తూనే ఉందని రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని లిఖించడానికి 1946 డిసెంబర్ 6 న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగిందని ఈ రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికైన ప్రముఖులలో జవహర్ లాల్ నెహ్రూ భారత జాతీయ కాంగ్రెస్ బాబు జగ్జీవన్ రాం కార్మిక వర్గం మహమ్మద్ అలీ జిన్నా ముస్లిం లీగ్ బి.ఆర్ అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాలు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఎం ఆర్ జయకర్ హిందూ మహాసభ సర్వేపల్లి రాధాకృష్ణ సరోజినీ నాయుడు తోపాటు తెలుగు నేతలు టంగుటూరి ప్రకాశం పంతులు నీలం సంజీవరెడ్డి పట్టాభి సీతారామయ్య దుర్గా బాయి దేశ్ ముఖ్ కళా వెంకట్రావు కల్లూరి సుబ్బారావు సత్యనారాయణ ఎస్ జి రంగా తదితరులు ఎన్నికయ్యారు రాజ్యాంగ పరిషత్తు లో సభ్యులతోపాటు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947లో ముసాయిదా కమిటీ ఏర్పాటు అయింది. దీనికి అంబేద్కర్ అధ్యక్షుడిగా ఉన్నాడు. ఏడుగురు సభ్యుల ప్రధాన కమిటీ తోపాటు కొన్ని ఉప కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి. ఇట్టి కమిటీలో 15 మంది మహిళలు రాజ్యాంగ సభలో పాల్గొని తమ వాదనను కూడా వినిపించారు.ఈరోజు ప్రజల అనుభవిస్తున్న స్వేచ్ఛా సమానత్వం రాజ్యాంగం నుండి సంక్రమించినదే ప్రజలు నిరక్షరాస్యులు అయిన విద్యా అర్హతలు కలిగి ఉన్న కూటికి లేని నిరుపేదలైన ధనవంతులైన ప్రజలందరూ కూడా రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగిస్తున్న వారే అధికారిక నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం పాలకులు అధికారులు అభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవాలని రాజ్యాంగము సూచిస్తుంది. ప్రజలకు సేవలు అందించేందుకు శాసన నిర్మాణ కార్యనిర్వాహక న్యాయ వ్యవస్థల్ని నెలకొల్పి ఆ మూడు వ్యవస్థల్ని పరస్పర సమన్వయంతో పనిచేసే ఏర్పాటు ఈ రాజ్యాంగం కల్పించింది. ప్రజలందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించింది 75 ఏళ్లుగా మన నాగరిక దేశాలమని తమకు తామే కితాబు లు ఇచ్చుకున్న అమెరికా కూడా వివక్ష లేకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించలేదు స్వాతంత్రం పొందిన వెంటనే కులం మతం లింగ భేదం చదువు ధనిక పేద లాంటి వివక్ష లేకుండా వయోజనులందరికీ కల్పించింది.నిర్దేశించిన భారత ప్రజలకు తోడు నీడగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో మండ్ల విజయ భాస్కర్ పాండురంగం నర్సింలు జైపాల్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం







**10 గంటల పాటు శ్రమించిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది భారీగా ఆస్తి నష్టం**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 26:** ఓ ప్లాస్టిక్ పరిశ్రమలో ఒక్క సారిగా చెలరేగిన మంటలు పరిశ్రమ మొత్తం వ్యాపించి పరిశ్రమను అగ్నికి ఆహుతి చేశాయి. మధ్యాహ్నం నుండి అర్ధరాత్రి వరకు మంటలు అదుపులోకి రాకపోవడంతో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ప్రజలు, పారిశ్రామిక వేత్తలు వ్యాపారస్తులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అలుపెరగకుండా శ్రమించిన మంటలను అదుపు చేయటం వారి వలన కాలేక పోయింది. ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినా పరిశ్రమ యాజమాన్యానికి భారీ ఆస్తి నష్టం జరిగింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడ లోని ఎస్ ఎస్ వి పరిశ్రమలో సంచుల తయారీ ప్రక్రియ నడుస్తుంది. రోజు లాగే కార్మికులు మంగళవారం పని చేస్తుండగా మధ్యాహ్న సమయంలో షార్ట్ సర్క్యూట్ వలననా లేక ఇంకేమైనా కారణం చేతనో గాని ఒకసారి గా మూడో అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలను అదుపు చేసేందుకు కార్మికులు ప్రయత్నించారు అయినా ఫలితం లేకపోవడంతో జీడిమెట్ల అగ్నిమాపక శాఖకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో మంటలను అదుపు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అంతకంతకూ ఎక్కువ అవుతున్న మంటలు మొత్తం మూడు అంతస్తుల భవనం చుట్టుముట్టడంతో పరిశ్రమ భవనం పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. కింది అంతస్తులో అధిక మొత్తంలో పాలిథిన్ సంచుల తయారీకి ఉపయోగించే ముడి సరుకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ఎగిసిపడుతున్న మంటలకు భవనం ఒక వైపు కూలిపోయింది. ఏడు ఫైర్ ఇంజన్లు నలభై వాటర్ ట్యాంకర్ల కు పైగా నీటిని ఉపయోగించిన అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. స్థానిక పారిశ్రామిక వేత్తలు సైతం అక్కడికి వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. రాత్రి కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడినా తీవ్రంగా శ్రమించిన ఫైర్ జిహెచ్ఎంసి డి ఆర్ ఎఫ్ సిబ్బంది,నాలుగు పోలీస్ స్టేషన్ల కు సంబంధించిన పోలీసులు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. బాలానగర్ ఏసిపి హనుమంతరావు ఘటన స్థలాన్ని పరిశీలించి ముందస్తుగా నీటి సరఫరాకు ఆదేశించారు.దూలపల్లి రోడ్డులో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ప్రత్యక్షంగా చర్యలు చేపట్టారు. అధికారులను నిర్లక్ష్యం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయి పారిశ్రామికవాడలో వివిధ శాఖల అధికారుల నిర్లక్ష్యం వలెనే ప్రమాదాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ అన్నారు. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఎన్నో పరిశ్రమలను నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వివిధ శాఖ అధికారులు వాటిని గుర్తించి సరైన సమయంలో చర్యలు తీసుకుని ఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతం అయ్యేవి కాదని ఆయన మండిపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడే అధికారులు హడావుడి చేస్తారని ఆ తర్వాత అంతా అమ్ముడు పోతారని వీరేష్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జీడిమెట్ల పారిశ్రామిక వాడ పై ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ విభాగం కార్మిక విభాగం నిబంధనలు అమలు అయ్యేలా చర్యలు చేపడితే ఎంతోమంది కార్మికులను కాపాడిన వారు అవుతామని అన్నారు. వ్యాపారస్థులు సైతం తమ లాభం కోసమే కాకుండా ప్రజా శ్రేయస్సు కార్మికుల శ్రేయస్సు కూడా ఆలోచించాలని అన్నారు. వెంటనే అధికారులు అక్రమ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నరకానికి దారి పురుషోత్తమాయగూడెం ఆకేరు ప్రవాహ బ్రిడ్జి









**వరద విపత్తు కు రోడ్డు ధ్వంసమైతే ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా పెట్టని అధికార యంత్రాంగం**

**ఎన్ని ప్రమాదాలు జరిగితే అధికారులు స్పందిస్తారంటున్న ప్రజలు**

**విపత్తు సమయంలో వచ్చి పోయిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు చేతులు దులుపుకున్నట్లేనా...?**

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 26:** మరిపెడ -మహబూబాబాద్ ప్రధాన రహదారి పురుషోత్తమాయగూడెం ఆకేరు ప్రవాహ బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాల బారిన పడుతూ క్షతగాత్రులు గా అనేక మంది మిగులుతున్నారు ఇటీవల ఏర్పడిన వరద విపత్తు తో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకేరు బ్రిడ్జి ఇరువైపులా రోడ్డు బీటలు పడి నీరు ప్రవహించింది తాత్కాలికంగా పనులు పూర్తి చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు దీంతో వాహనదారులు రాకపోకలతో ప్రమాదాలకు గురై క్షతగాత్రులు గా మిగులుతున్నారు. గత రెండు నెలల్లోనే అనేక ప్రమాదాలు చోటు చేసుకుని అనేక మందికి తీవ్ర గాయాలు కాగా ఆ కుటుంబాలు దీనస్థితికి చేరుతున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం ఏం పట్టనట్టు నామమాత్రపు మట్టి రోడ్లు వేశారు . రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు తీవ్రస్థాయికి చేరుతున్నాయి. ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ ప్రజలు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే క్షేత్ర స్థాయిలో రోడ్డు ను మరమ్మతులు చేసి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు...

## మాగనూరు పాఠశాలలో

# మళ్లీ ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత





**వరుస సంఘటనలు మళ్లీ అదే సీన్ రిపీట్**

**- విరోచనాలు తలనొప్పితో ఆసుపత్రిలో చేరిన 40 మంది విద్యార్థులు**

**- పది రోజుల కిందటే 100 మందికి అస్వస్థత**

**- డీఈవో సహా పలువురిని సస్పెండ్ చేసిన మారని తీరు**

**- ప్రజాసంఘాలు ప్రతిపక్షాలు తల్లిదండ్రుల ఆందోళన**

**- సంఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 26** నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన 40 విద్యార్థులకు వాంతులు విరోచనాలు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

స్థానిక దవాఖాన లో పలువురు విద్యార్థులను మక్తల్ కు పలువురిని చికిత్స కొరకు పంపించినట్లు తెలిపారు. మధ్యాహ్నం విద్యార్థులకు వంకాయ,సాంబార్ తో కూడిన ఆహారాన్ని అందించారు.తిన్న కాసేపటికి విద్యార్థులకు తలనొప్పి విరోచనాలు, కడుపునొప్పి అంటూ బాధపడ్డారు. ఈనెల 20న ఇదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో దాదాపు 100 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు.ఈ ఘటనపై స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అవడంతో మండల విద్యాధికారి,జిల్లా విద్యాధికారి తో పాటు పలువురుని సస్పెండ్ చేయగా. .




మరికొంత మంది ఉన్నతాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ స్వయంగా పాఠశాలను సందర్శించి.. విచారణ చేపట్టి,వంట ఏజెన్సీని తొలగించారు.ఇన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు లేకపోగా మరోసారి అదే పాఠశాలల్లో సీన్ రిపీట్ అయింది.దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు,విపక్షాలు,ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మదనా పురం మండల కేంద్రంలో శంకరం పేట గ్రామం లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ**






**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 26:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం కేంద్రంలో మరియు శంకరమ్మ పేట గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందిస్తూ రూపొందించబడిన ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది అని, దేశాన్ని ఒకే తాటిపై తెచ్చే రాజ్యాంగం మనదని,అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించు కొని బాధ్యతగల పౌరులుగా ఉందామని తెలిపారు.కుల మత వర్గ ప్రాంతీయ బేధాలు లేకుండా వ్యక్తి స్వేచ్ఛగా బ్రతికే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోలేకపోతే భారతదేశం అంధకారంలోకి నెట్టు వేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పి.కృష్ణయ్య కురుమన్న శ్రవణ్ కుమార్ పసుపుల కృష్ణ బాల్ రాజ్ మన్యం తదితరులు పాల్గొన్నారు.

# రాకొండలో ఇసుక దంపులు సీజ్

**- ఇసుక దంపులు సిజ్ చేసిన....మరికల్ తహసీల్దార్ జమీల్, ఆర్ఐ సుధాకర్ రెడ్డి**

**- ఫలించిన నేను సైతం పోరాటం**

**- 50 ట్రిప్పుల ఇసుకను... మరికల్ ఏఎస్సై కు అప్పగింత**

**- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్**





**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 26:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం రాకొండ గ్రామంలో గత కొంత కాలంగా ఇసుక మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుందని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ చేస్తున్న పోరాటం ఫలించిందని అన్నారు. రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా పట్టపగలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త ప్రవీణ్ చేస్తున్న పోరాటానికి మంగళవారం ఎట్టకేలకు ఫలితం దక్కిందని కోరారు. ఈ నేపథ్యంలోనే రాకొండ గ్రామంలో అక్రమ ఇసుక డంపులను మరికల్ తహసీల్దార్ జమీల్,ఆర్ఐ సుధాకర్ రెడ్డిలు మంగళవారం సీజ్ చేశారు. అనంతరం సీజ్ చేసిన 50 ట్రిప్పుల ఇసుకను మరికల్ ఏఎస్సై కు అప్పగించారు. ఇసుక అక్రమ రవాణా ను....అడ్డుకుంటాం నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా మళ్లీ మళ్ళీ రెచ్చిపోతున్న....అడ్డుకోవాల్సిన పోలీసులు మైనింగ్,రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా తాపీగా చోద్యం చూస్తున్నారని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. అంతేకాకుండా గతంలో ఇసుక మాఫియాకు కొందరు స్థానిక పోలీసులు, రెవిన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయని అయన ఆరోపించారు.రాకొండ ఇసుక మాఫియాను అడ్డుకుంటామని,ఇసుక మాఫియాపై వాల్టా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, నేను సైతం" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిద్ది ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మెట్ పల్లి కోర్టు న్యాయమూర్తి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 26:** మెట్ పల్లి మునిసిఫ్ కోర్టులో న్యాయమూర్తి ఎన్ అరుణ్ కుమార్ న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది చే రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయించారు భారత ప్రజల మైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తులో నూ అవకాశాల్లో నూ సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ న్యాయవాదులు వెంకటస్వామి జెడి సుధాకర్ మారుతి కోర్టు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com